


మంగళవారం | 17 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 6


# పోషణ అభియాన్ అద్భుత పథకం

- రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మి బాయి



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 గంటలకు

మిగతా 2 లో...

- ఆటో డ్రైవర్ నుంచి పట్టణ తొలి పౌరుడి వరకూ
- 20వ డివిజన్ ప్రజల తీర్పుతో మేయర్ పీఠం
- సిపిఐ ఘన విజయానికి ప్రతీకగా గణేష్
- సామాన్య కుటుంబం నుంచి నాయకత్వ స్థానానికి




5 లో..

# గణేష్ అనే నేను...

## గూడెం మేయర్ గా బాధ్యతలు స్వీకారం

“గణేష్ అనే నేను...” అంటూ ప్రమాణ స్వీకారం చేసిన ఆ క్షణం కొత్తగూడెం కార్పొరేషన్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయింది. సుజాతనగర్ టౌన్ 20వ డివిజన్ కార్పొరేటర్ మూడ్ గణేష్ నేడు అధికారికంగా కొత్తగూడెం మేయర్ గా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగిన ఆయన ఇప్పుడు పట్టణ తొలి పౌరుడిగా నిలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి







# కొత్తగూడెం కార్పొరేషన్‌లో కొత్త అధ్యాయం

- మేయర్‌గా మూడ్ గణేష్ ప్రమాణ స్వీకారం
- ఉపమేయర్‌గా సిరిపురపు లలిత కుమారి బాధ్యతలు
- అన్ని పార్టీల కార్పొరేటర్లు హాజరు
- బీఆర్ఎస్ సభ్యుల గైర్హాజరు

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం మేయర్, ఉపమేయర్‌లతో పాటు ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. హంగ్ పరిస్థితుల్లో రాజకీయ సమీకరణాల తర్వాత సిపిఐకి చెందిన 20వ డివిజన్ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించగా, కాంగ్రెస్‌కు చెందిన సిరిపురపు లలిత కుమారి ఉపమేయర్‌గా ప్రమాణం చేశారు. కార్యక్రమం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల సమక్షంలో నిర్వహించబడింది. మొత్తం 60 డివిజన్లకు చెందిన కాంగ్రెస్, సిపిఐ, బీజేపీ, సిపిఎం, స్వతంత్ర కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల ఫలితాల్లో

మిగతా 2 లో...

# ఆరు ఐఈడీలు నిర్వీర్యం, డంప్ స్వాధీనం

- ♦ వేరు వేరు చోట్ల మావోయిస్టుల స్మారక స్తూపాల కూల్చివేత





**చర్ల, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టు సంస్థకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారంలో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయి. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటెన్సివ్ సోదాలు ఏరియా డామినేషన్ ఆపరేషన్లలో, మొత్తం ఆరు ఐఈడీలను స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేశారు. పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు ఇతర సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

**తడ్పల బేస్ ప్రాంతంలో రెండు ఐఈడిలు స్వాధీనం:**
ఉసుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 229వ సి ఆర్ పీ ఎఫ్ బెటాలియన్ నుండి ఒక బృందం, తడ్పల బేస్ ప్రాంతంలో శోధన ఆపరేషన్ నిర్వహించింది. ఈ శోధనలో, బేస్ కు దక్షిణంగా ఉన్న డ్రెయిన్ దగ్గర రెండు ఐ ఈ డి లు కనుగొన్నారు . ఈ ఐ ఈ డి లలో

మిగతా 2 లో...

## 10 లో విద్యార్థులు అన్ని సబ్జెక్టులో ఉత్తీర్ణులయ్యేలా

# ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

- ఐటీడీఏ పీవో రాహుల్



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని అన్ని సబ్జెక్టులలో భయాందోళనకు గురికాకుండా 100% ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం నాడు కొత్తగూడెం లోని పీఎంహెచ్ , పాల్వంచలోని ఏ జి హెచ్ ఎస్, రామవరం లోని పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, పరీక్షలు

మిగతా 2 లో...

# పోషణ అభియాన్ అద్భుత పథకం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రం తెరవాలని, తెరిచిన వెంటనే టీచర్, హెల్పర్, లబ్ధిదారుల హాజరు కేంద్ర రాష్ట్ర స్థాయి అప్లికేషన్లు అయినటువంటి పోషణ ట్రాకర్, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో నమోదు చేయాలని తెలిపారు. వైద్యశాఖ సమన్వయంతో అతి తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, తక్కువ బరువుతో ఉన్న పిల్లలను ప్రత్యేకంగా పర్యవేక్షించి వైద్యుల సూచనల మేరకు న్యూట్రిషన్ రీహబిటేషన్ సెంటర్కి పంపించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా అత్యాధునిక సాంకేతిక పరికారాలతో పిల్లల ఎత్తు, బరువులు చూసి సరైన సమయంలో సరైన పోషణ అందించాలని కోరారు. కిశోర బాలికల కోసం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద "ఇందిరమ్మ అమృతం" పేరుతో 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలకు మిల్లెట్స్ తో



కూడిన చిక్కిలు నెల నెల అందజేయడం జరుగుతుందని తద్వారా రక్త హీనత లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండడమే మన లక్ష్యం అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పౌష్టికాహార పంపిణీలో జాప్యం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎవరైనా గుత్తేదారులు పంపిణీ విషయంలో కానీ నాణ్యత విషయంలో గానీ అలసత్వం ప్రదర్శిస్తే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ప్రతినెల షెడ్యూల్ ప్రకారం అంగనవాడి పర్యవేక్షకురాలు (సూపర్వైజర్) తమ సెక్టార్ యొక్క అంగన్వాడీ కేంద్రాల సందర్శించి రాష్ట్ర పోర్టల్ ఎం ఎం అంగనవాడిలో వివరాలను నింపాలని, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార విలువలపై టీచర్లకు అవగాహన కల్పిస్తూ, పోషణ అభియాన్ పథకంలో భాగంగా తల్లుల కమిటీ, గ్రామస్తులు, గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సామూహిక వేడుకలు అయినటువంటి అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతాలు నిర్వహిస్తూ వారిలో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వతంగా అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించేందుకు గాను పెరటి తోట పెంపకాలు (న్యూట్రి గార్డెన్స్) నిర్మించారని దీనిని ఆదర్శంగా తీసుకొని వివిధ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జే. స్వర్ణలత లెనీనా, జిల్లా సిడిపివోలు ప్రసన్నలక్ష్మి, జయలక్ష్మి, తార, అరుణ కుమారి, పద్మశ్రీ, చైతన్య, సలోమి, హేమ సత్య, జ్యోతి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, జిల్లా కార్యాలయ సిబ్బంది హసీనా, భార్గవి, డి. సి .పి .ఓ హరికుమారి, చైల్డ్ లైన్ సందీప్, జిల్లా పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారంలో నిశ్శబ్దం... కాంగ్రెస్‌లో అసహనం

♦ పొత్తు తర్వాత శ్రేణుల్లో అంతర్మథనం



**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 , ప్రజాజ్యోతి :** కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన మేయర్, ఉపమేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బయటకు సాధారణంగా కనిపించినా, కాంగ్రెస్ శ్రేణుల్లో మాత్రం స్పష్టమైన మౌన అసహనం కనిపించింది. వేదికపై కార్యక్రమం సజావుగా సాగింది. కానీ కాంగ్రెస్ కార్పొరేటర్ల ముఖాల్లో కనిపించిన నిశ్శబ్దం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. గ్రామపంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ – సీపీఐ మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. ప్రతి పంచాయితీ, డివిజన్‌లలో నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం సాగింది. భారీగా ఖర్చు చేసి, కేడర్‌ను కదిలించి, ఓటు కోసం గట్టిగా తలపడిన నేతలు చివరికి రాష్ట్ర స్థాయి చర్చలతో ఒక్కసారిగా పొత్తులోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. హంగ్ నేపథ్యంలో మేయర్ పీఠం సీపీఐకి, ఉపమేయర్ పదవి కాంగ్రెస్‌కు దక్కడం స్థానికంగా పోటీ చేసిన నేతలకు అంత సులభంగా జీర్ణం కాలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రమాణ స్వీకారం సమయంలో సాధారణంగా కనిపించే సంబర వాతావరణం ఈసారి కనిపించలేదని హాజరైనవారు చెబుతున్నారు. కొందరు కాంగ్రెస్ కార్పొరేటర్లు కార్యక్రమం మొత్తం మౌనంగా ఉండడం గమనించబడింది. ఎన్నికల ముందు తీవ్రంగా విమర్శలు చేసిన పార్టీతో ఇప్పుడు అధికార భాగస్వామ్యం చేసుకోవాల్సి రావడం శ్రేణుల్లో అంతర్మథనానికి దారి తీసిందన్న విశ్లేషణ వినిపిస్తోంది. స్థానికంగా పోటీ చేసిన నాయకుల అభిప్రాయాలు పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదన్న భావన కూడా అసంతృప్తికి కారణమైందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పైస్థాయి నిర్ణయం రాజకీయంగా అవసరమై ఉండొచ్చు. కానీ కేడర్ స్థాయిలో ఆ నిర్ణయం ఎలా స్వీకరించబడుతుందన్నది మరో ప్రశ్నగా మారింది. ఈ అంశంపై బహిరంగంగా ఎవరూ స్పందించకపోయినా, ప్రమాణ స్వీకార వేదికపై కనిపించిన నిశ్శబ్దమే చాలా చెప్పిందన్న భావన రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇప్పుడు కాంగ్రెస్ ముందున్న అసలు సవాల్ ఒక్కటే.. ఈ అంతర్గత అసహనాన్ని ఎలా సమతుల్యం చేస్తారు? అని. పదవులు ఖరారయ్యాయి. ప్రమాణ స్వీకారం పూర్తైంది. కానీ కాంగ్రెస్ శ్రేణుల్లో మౌనంగా కనిపించిన ఆ అసంతృప్తి కొత్తగూడెం పట్టణ రాజకీయాల్లో ఇంకా చర్చనీయాంశంగానే ఉంది.

## ఆరు ఐఈడీలు నిర్వీర్యం, డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)




ఒకటి బీర్ బాటిల్ లో మరొకటి బి జి ఎల్ లో అమర్చబడి ఉన్నాయి. తదుపరి శోధనలో భద్రతా దళాలు భూగర్భంలో దాచిన పేలుడు పదార్థాలు మావోయిస్టు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నాయి. స్వాధీనం చేసుకున్న పదార్థంలో బి జి ఎల్ – 40 ముక్కలు, బి జి ఎల్ రౌండ్లు – 35 ముక్కలు, బ్యాటరీలు – 90 ముక్కలు, డైరెక్షనల్ ఐ ఈ డి తయారీకి ఇనుప పైపులు – 7 ముక్కలు, ముడి గ్రెనేడ్ తయారీ పదార్థం, ఇనుప ప్లేట్, లాత్ మెషిన్ భాగాలు, ఇనుప కట్టర్ బ్లేడ్, ప్లాస్టిక్ డ్రమ్, స్టీల్ ట్రంక్, వాటర్ పంప్, సబ్బు, డిటర్జెంట్ పౌడర్, మ్యాగజైన్ పౌచ్ రోజువారీ ఉపయోగం కోసం ఇతర వస్తువులు, నాలుగు బీర్ బాటిల్ ఐ ఈ డి లు కొండపద్దు ప్రాంతంలో కనుగొన్నారు. అదే క్రమంలో, సి ఆర్ పీ ఎఫ్ 22వ సి ఆర్ పీ ఎఫ్ 214వ బెటాలియన్ సంయుక్త బృందం భోపాల్పట్నం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కొండపద్దు ప్రాంతంలో మందుపాతర నిర్మూలన సమయంలో భూమిలో పాతిపెట్టిన 4 బీర్ బాటిల్ ఐ ఈ డి లను స్వాధీనం చేసుకుంది.భద్రతా ప్రమాణాలను అనుసరించి, అన్ని ఐ ఈ డి లను అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేశారు.

**రెండు చోట్ల అక్రమ మావోయిస్టు స్మారక చిహ్నాలు కూల్చివేత:**
ఉసుర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కమలాపూర్ అడవులలో సి ఆర్ పీ ఎఫ్ 229/ఈ మావోయిస్టు స్మారక చిహ్నాన్ని కూల్చివేశారు. గంగాలూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కొర్చోలిలో మరో మావోయిస్టు స్మారక చిహ్నాన్ని కూడా సి ఆర్ పీ ఎఫ్ 222వ బెటాలియన్ ధ్వంసం చేసింది.జిల్లాలో మావోయిస్టు సంస్థకు వ్యతిరేకంగా భద్రతా దళాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి అని ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి శోధనా కార్యకలాపాలు కొనసాగుతాయని అధికారులు అన్నారు .

## కొత్తగూడెం కార్పొరేషన్‌లో కొత్త అధ్యాయం





(మొదటి పేజీ తరువాయి...)

స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో ఏర్పడిన హంగ్ పరిస్థితి తర్వాత ఈ ప్రమాణ స్వీకారం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. పాలకవర్గం అధికారికంగా బాధ్యతలు చేపట్టడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త దశ ప్రారంభమైంది. అయితే బీఆర్ఎస్‌కు చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. వారి గైర్హాజరు రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఎన్నికల అనంతర పరిణామాలపై పార్టీ అసంతృప్తిని ఇది ప్రతిబింబిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 22, సిపిఐ 22, బీఆర్ఎస్ 8, బీజేపీ 1, సిపిఎం 1, స్వతంత్రులు 6 స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో హంగ్ కార్పొరేషన్ ఏర్పడింది. అనంతరం జరిగిన చర్చలతో కాంగ్రెస్, సిపిఐ అవగాహనకు రావడంతో మేయర్, ఉపమేయర్ స్థానాలపై ఒప్పందం కుదిరి నేడు అమల్లోకి వచ్చింది. ప్రమాణ స్వీకారంతో కొత్త పాలకవర్గం అధికారికంగా బాధ్యతలు చేపట్టినా, హంగ్ పరిస్థితుల్లో పరస్పర సహకారం ఎంతవరకు కొనసాగుతుందన్నది చూడాల్సి ఉంది. పట్టణ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, రాజకీయ సమతుల్యత.. ఇవే ఇకపై కార్పొరేషన్ ముందున్న ప్రధాన పరీక్షలుగా మారనున్నాయి.

## 10 లో విద్యార్థులు అన్ని సబ్జెక్టులో ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)





అయిపోయే వరకు విద్యార్థినీ విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే వారిని పాఠశాలలకు తీసుకొని రావాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పిల్లలు ఎక్కువ శాతం తెలుగు సబ్జెక్టులలో ఫెయిలవుతున్నారని సంబంధిత సబ్జెక్టు టీచర్లు తెలుగు సబ్జెక్ట్ చదవడంలో ఎవరైనా వెనుకబడి ఉంటే వారిపై దృష్టి సారించాలని, పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి మనసులో భయాలు పెట్టుకోకుండా బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని, అనంతరం పరిసరాలు , స్టోర్ రూమ్ పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం స మ యానుకూల ంగా అల్పాహారంతో మొదలు కొని రాత్రి డిన్నర్ వరకు అందజేయాలని, స్టడీ అవర్స్ నిర్వహణలో ఉపాధ్యాయులు అలసత్వం వహించకూడదని, సంబంధిత హెచ్ఎం ప్రతిరోజు పిల్లలు చదువుతున్న సబ్జెక్టులను పరిశీలించాలని అన్నారు. రామవరం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను కలిసి భవిష్యత్తులో ఏం కావాలని అనుకోని కోరి తీసుకున్న సబ్జెక్టులను బాగా ప్రాక్టికల్ చేసి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని అన్నారు. అనంతరం విద్యార్థినీలు ఆడుతున్న చెస్ గేమ్ ను పరిశీలించి చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో ఆడుకొని నైపుణ్యాలు సాధించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏ టి డి ఓ చంద్రమోహన్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శ్రీ ఉమా గణపతి శివాలయం

- అంగరంగ వైభవంగా నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణం
- మహా అన్నదాన కార్య క్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు







**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆమ్‌బజార్‌లోని ఉమా గణపతి శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ఉదయం 5 గంటల నుంచే ఆలయ పురోహితులు సోమేశ్వర శర్మ, భరత్వాజ్ శర్మ ఆధ్వర్యంలో ఉమామహేశ్వరులకు మహాన్యాస పూర్వక అభిషేకాలు, విశేష అలంకరణలు, మంగళ వాద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు అనంతరం శివపార్వతుల ఎదురుకోలు నిర్వహించి, అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. అనంతరం లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించగా, ఆలయం అంతటా శివనామ స్మరణతో భక్తి పారవశ్యం అలుముకుంది. సోమవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఇల్లందు వాసవి క్లబ్, వాసవి వనితా క్రౌన్ ఆధ్వర్యంలో మజ్జిగ, ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీ ఉమాగణపతి శివాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడగా, వందలాది మంది భక్తులు పాల్గొన్నప్పటికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి వేడుకలు భక్తి, సంప్రదాయం, సామూహిక సేవాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉమా గణపతి శివాలయం ఆలయ కమిటీ మెంబర్స్ సిహెచ్ చక్రధర్, యెలుగూరి మధుబాబు, జి సురేష్, ఆర్.శంకర్, పి.రాజు, ఎస్ మహేష్, ఎన్.ఆనంద రావు, ఎస్.సుబ్బారావు, కె.భాస్కర్, వై.మనోజ్, ఇల్లందు ఆర్యవైశ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను సన్మానించిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీలో 13, 18, 19 వార్డుల నుంచి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన దండు సారయ్య, పాబోలు స్వాతి, పింగళి అనూహ్య లను సోమవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ బిఆర్ఎస్ శ్రేణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించాలని, వారి నమ్మకాన్ని ఎప్పటికీ ఇలానే కొనసాగిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎస్ రంగనాథ్, అబ్దుల్ నభి , జెకె శ్రీను, వసంత రావు, ఘాజీ, యండి జాఫర్, దేరంగుల పోశం, ఎంటెక్ మహేందర్, రాచపల్లి శ్రీనివాస్, గడ్డి శ్రీనివాస్, రవి గౌడ్, ఇమ్రాన్, యండి జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్పీఎఫ్ 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

- పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం





**చర్ల, ఫిబ్రవరి 16: (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో సోమవారం పూసుగుప్ప గ్రామంలో సిఆర్పిఎఫ్ ఎఫ్/81 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా పూసుగుప్ప గ్రామంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ల పై ఉచిత శిక్షణ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఫ్ 81 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్షు కుమార్ ప్రసాద్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ 81ఎఫ్ బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా పూసుకుప్ప గ్రామంలోని పేద మహిళలకు కుట్టు మిషన్ పై శిక్షణ 30 రోజులపాటు ఇచ్చి వారికి కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సిఆర్పిఎఫ్ ఎఫ్ / 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిరుపేద ప్రజలకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. కేంద్ర ప్రభుత్వం స్కీం లో భాగంగా కేంద్ర హోమ్ శాఖ వారు ఆదేశాల ప్రకారం సిఆర్పిఎఫ్ ఎఫ్ / 81బెటాలియన్ ఈ సివిక్ యాక్షన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని దానిలో భాగంగా గతవారం భీమారం గ్రామంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని అదేవిధంగా నేడు 34 మంది మహిళలను గుర్తించి వారికి కుట్టు మిషన్ పై శిక్షణ కల్పించి వారికి తరువాత వారి జీవనోపాధికి ఆసరాగా వారు అభివృద్ధి చెందేందుకు కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేస్తున్నామని అన్నారు. ఈ విధంగా ఆదివాసి ప్రాంతాల్లోని పేద ప్రజలకు సిఆర్పిఎఫ్ ఎఫ్ 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాములు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండేందుకు దోహదపడతామని అన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

- శిక్షణా కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ విద్యాలత



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** ప్రతి గ్రామపంచాయతీలో జరిగే అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంలో సర్పంచ్, ఉపసర్పంచ్ లతో పాటు వార్డుసభ్యుని పాత్ర కీలకమని పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ విద్యాలత అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ రైతువేదికలో మండలంలోని వార్డుసభ్యులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సోమవారం నుంచి 20వ తేదీవరకు మొదటి బ్యాచ్ వార్డుసభ్యులకు, 23 నుంచి 27వ తేదీవరకు రెండవ బ్యాచ్లో వార్డుసభ్యులకు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా వార్డు సభ్యులుగా గెలుపొందిన వారంతా ఆయా పంచాయతీల్లో అభివృద్ధికి సహకరిస్తూ వారి విధులు, విధానాలు, అధికారం, శానిటేషన్, స్ట్రీట్లైట్లు, విద్య విధానంపై ఎలా వ్యవహరించాలి... ఐదేళ్లపాటు వారు చేపట్టే విధులు, పాటించాల్సిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వార్డుసభ్యులు కీలకంగా మారి ఆయా వార్డులో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై దృష్టిసారించి సర్పంచ్, ఉపసర్పంచ్ ల ద్వారా ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలో అవగాహన కల్పించారు. ఐదురోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని, ఈ శిక్షణలో వార్డుసభ్యులు పంచాయతీ పాలనపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఆమె వార్డుసభ్యులకు మెటీరియల్ ను అందజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ కుమార్, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో బాలయ్య, ఆయా పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేడు పాల్వంచ సబ్ స్టేషన్ లో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

**పాల్వంచ, ఫిబ్రవరి 16 ,ప్రజా జ్యోతి:** పాల్వంచ, ములకలపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులకు పాల్వంచలోని టౌన్ సబ్ స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 17న మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఏడీఈ రహీముల్ హుస్సేన్ తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ పునరుద్ధరణ , కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం , ఓల్టేజీలో హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు , అదనపు లోడు క్రమబద్ధీకరణ , సర్వీస్ పేరు మార్పు, బిల్లులు కేటగిరీల మార్పు సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ఏ డి ఈ వివరించారు. రాతపూర్వకంగా వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.గంట వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో చైర్ పర్సన్ వేణుగోపాల చారి ( సి జి ఆర్ ఎఫ్–1 ), రమేష్ (టెక్నికల్ మెంబర్), దేవేందర్ ( ఫైనాన్స్ మెంబర్), రామారావు (ఇండిపెండెంట్ మెంబర్) పాల్గొన్నారు.

# సుద్దరేవు గ్రామంలో మట్టి రోడ్డుకు శ్రీకారం

- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా మర్కోడు గ్రామపంచాయతి

**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి 16. ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండల మర్కోడు పంచాయతీ పరిధిలోని సుద్దరేవు గ్రామంలో మట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 6వ వార్డు పరిధిలోని కొమరం వసంతరావు ఇంటి నుండి కొమరం హనుమంతు ఇంటి వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు. శుక్రవారం సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ సతీష్ కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు. నాయకులు ఎంపీపీ పడిగ సమ్మయ్య, సుతారి కృష్ణ. వార్డు సభ్యులు. కొమరం రామారావు. పూణెం నరేందర్ కొమరం రజిత్ గ్రామ పెద్దలు కొమరం రఘుపతి, పూణెం రమేష్, కొమరం రామనాథం, కొమరం నాగార్జున్, సత్యనారాయణ, రవి, నవీన్, సతీష్, ఉదేశ్. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు. గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు



**చర్ల, ఫిబ్రవరి 16:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు జరగనున్న మొదటి విడత శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమయ్యాయి. స్దానిక రైతు వేదికలో జరుగుతున్న శిక్షణ శిబిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కనపర్తి ఈదయ్య వార్డు సభ్యులను ఉద్దేసించి ప్రసంగించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకంగా వ్యవహరించాలని కోరారు. తమతమ వార్డులలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు సర్పంచ్, ఉపసర్పంచ్ ల దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. సర్పంచ్, ఉపసర్పంచ్ లతో సమన్వయంతో వ్యవహరించి గ్రామాభిలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేసారు. వార్డు సభ్యులకు శిక్షకులు రాంబాబు, సాంబశివరావు, ఉదయ్, కార్తీక్ లు ఐదురోజులపాటు వివిద అంశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా నేటి రెండు విడతలుగా మండలంలోని 26 గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. మొదటి విడత శిక్షణ నేటి నుండి 20 వ తారీఖు వరకు రెండవ విడత శిక్షణ 23 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే మొదటి విడత శిక్షణలో సికత్తిగూడెం, చర్ల, గొంపల్లి, కేశవాపురం, కొయ్యూరు, లక్ష్మి కాలని, లింగాపురం, పులిగుండాల, పూసుగుప్ప, సుబ్బంపేట, తేగడ, తిప్పాపురం, ఉప్పరిగూడెం పంచాయతీలలోని 115 మంది వార్డు సభ్యులు శిక్షణలో పాల్గొంటున్నారు. 23 వ తేదీ నుండి ప్రారంభం కానున్న రెండవ విడత శిక్షణలో బోదనెల్లి, చిన్నమిడిసిలేరు, దేవరాపల్లి, గొమ్ముగూడెం, కలివేరు, కొత్తపల్లి, కుదునూరు, కుర్నపల్లి, మొగళ్లపల్లి, పెద్దమిడిసిలేరు, పెద్దపల్లి, ఆర్ కొత్తగూడెం, సత్యనారాయణ పంచాయతీలకు చెందిన మరో 115 మంది పాల్గొననున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 600 లీటర్ల డీజిల్ స్వాధీనం

- అదుపులో ఇద్దరు వ్యక్తులు



**దమ్మపేట,ఫిబ్రవరి. 16(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలంలోని మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 600 లీటర్ల డీజిల్‌ను దమ్మపేట పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర ప్రాంతంలోని వేగవరం నుండి సరైన ధ్రువపత్రాలు లేకుండా దమ్మపేట వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనలో ఉపయోగించిన ఎర్టిగా కారును సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసిన డీజిల్, వాహనం, వ్యక్తులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సివిల్ సప్లై డిపార్ట్మెంట్‌కు అప్పగించారు.తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇలాంటి అక్రమ ఇంధన వ్యాపారాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని దమ్మపేట ఎస్.ఐ సాయి కిశోర్ రెడ్డి స్పష్టం చేశారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు సీమంతాలు



**టేకులపల్లి, ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం బద్దుతండ పంచాయతి మద్దిరాల తండ గ్రామలోని అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారములో భాగంగా శిశువు,చిన్నపిల్లల ఆహారము అలవాట్లపైన, తల్లిపాలు ప్రాముఖ్యత గూర్చి,గర్బవతులు, బాలింతలకు,పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్దుతండ సర్పంచ్ బానోత్ నరేష్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భూక్య జ్యోతి, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో మంత్లీ ప్రయాస్ మీటింగ్

- సికేర్ పోర్టల్ ద్వారా క్లెమ్ సెటిల్మెంట్
- సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ ఏం.కనకమ్మ




**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 16 – ప్రజాజ్యోతి:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జిఎం అధ్యక్షతన సీఎంపిఎఫ్ వారి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయం నందు మంత్లీ ప్రయాస్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.వి. కోటి రెడ్డి, రీజినల్ కమిషనర్ సీఎంపిఎఫ్ ఏం.కనకమ్మ, కే.వంశీధర్ లకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. తదనంతరం కొత్తగూడెం ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్ మరియు సీఎంపిఎఫ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ సీఎంపిఎఫ్ గారు మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటున్న మాజీ ఉద్యోగులు వారి బ్యాంక్ అకౌంట్ ను ఫార్మర్ సర్వేయర్ గా మార్చుకొని వారి యొక్క నామిని మాజీ ఉద్యోగి భార్య ఆధార్ కార్డు ను సీఎంపిఎఫ్ ఆఫీస్ లో సమర్పించి మాజీ ఉద్యోగి మరణాంతరం విడో పెన్షన్ కు ఎలాంటి జాప్యం జరగకుండా పెన్షన్ పొందుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రాయాస్ అనే కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించి సి–కేర్ పోర్టల్ ద్వారా క్లైమ్ సెటిల్మెంట్ కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించి సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సి–కేర్ పోర్టల్ లో సంబంధిత సింగరేణి సిబ్బంది అప్లోడ్ చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ కమిషనర్స్ మాట్లాడుతూ ప్రాయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ చేసే సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీ–కేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపీఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. సీ–కేర్ పోర్టల్ ద్వారా ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మాజీ ఉద్యోగుల అప్లికేషన్లను తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిఎం జి. వి కోటి రెడ్డి తో పాటు సీఎంపీఎఫ్ కమిషనర్స్ కే. వంశీధర్, ఎం.కనకమ్మ, అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం( ఫైనాన్స్) ఈ.భీబస్తా, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణాధికారి వెంకటేశ్వరరావు, సీనియర్ పిఓ ఎం. మురళి, ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ అజ్మీరా శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్ట్మెంట్ లోని సంబంధిత పెన్షన్ సెటిల్మెంట్ సిబ్బంది, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం





**చర్ల, ఫిబ్రవరి 16:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలోని పోలీసులు నక్సల్ వ్యతిరేక ప్రచారంలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సతమారి కొండలలో మావోయిస్టులు దాచిపెట్టిన ఆటోమేటిక్ ఆయుధాల నిల్వను జిల్లా పోలీసు దళానికి చెందిన ఈ–30 ఆప్స్ బృందం స్వాధీనం చేసుకుంది. ఇటీవల లొంగిపోయిన మావోయిస్టుల నుండి అందిన సమాచారం ఆధారంగా పోలీసులు ఈ పురోగతిని సాధించారు. జనవరిలో జనజీవన స్రవంతి సమాజంలోకి తిరిగి వచ్చిన మావోయిస్టులు, ఒడిశా రాష్ట్ర కమిటీ అగ్ర నాయకత్వం బడేగొబ్రాలోని సతమారి కొండలలో ఆయుధాలను దాచిపెట్టిందని విచారణలో వెల్లడించారు.సమాచారం అందిన వెంటనే సోమవారం సోదాలు నిర్వహించడానికి ఒక పోలీసు బృందాన్ని పంపారు. తీవ్ర శోధన తర్వాత కొండల నుండి పెద్ద మొత్తంలో ఆయుధాలు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు సంఘటనా స్థలం నుండి ఆయుధాలు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు, వాటిలో రెండు ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, ఒక ఇన్సాస్ రైఫిల్, 12 బోర్ గన్ లు , మూడు ఎస్ ఎల్ ఆర్ మ్యాగజైన్లు , ఒక ఇన్సాస్ మ్యాగజైన్, 28 లైవ్ కాట్రిడ్జ్‌లు ఉన్నాయి.2024 నుండి నక్సలైట్ ఫ్రంట్‌లో గరియాబంద్ పోలీసులు చారిత్రాత్మక విజయాన్ని సాధించారు అని గణాంకాల ప్రకారం పోలీసుల చురుకుదనం కారణంగా ఈ ప్రాంతంలో మావోయిస్టు హింస ఇప్పుడు చాలా తక్కువగా ఉంది అని అధికారులు అన్నారు . **గరియాబంద్ జిల్లాలో 2024 నుండి 2026 వరకు పోలీసులు సాధించిన విజయాలు :** ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల సంఖ్య – 31, గరియాబంద్‌లో లొంగిపోయిన నక్సలైట్ల సంఖ్య – 29, మావోయిస్టుల నుండి స్వాధీనం చేసుకున్న గ్రేడెడ్ ఆయుధాలు – 31, ఇతర ఆయుధాలు – 42, మొత్తం 73, మావోయిస్టుల నుండి స్వాధీనం చేసుకున్న మొత్తం – రూ. 62,50,000/– మావోయిస్టుల నుండి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రిక్ డిటోనేటర్లు – 304, నాన్–ఎలక్ట్రిక్ డిటోనేటర్లు – 22, ఐ ఈ డి బాంబులు – 14, కార్డెక్స్ వైర్ – దాదాపు 114.49 మీటర్లు, బి జి ఎల్ సెల్స్ – 57అని అధికారులు అన్నారు.గరియాబంద్ పోలీసుల సత్వర చర్య కారణంగా, ధమ్తారి–గరియాబంద్–నువాపాడ డివిజన్‌లోని దాదాపుగా మావోయిస్టులు లొంగిపోయారు అని సతమారి కొండను స్వాధీనం చేసుకోవడం మావోయిస్టులకు పెద్ద దెబ్బగా అధికారులు భావిస్తున్నారు.

## గట్టు గూడెం గుట్టపై శివలింగం దర్శనం

- భక్తులకు అడ్డంకులు తొలగించాలని డిమాండ్
- బీజేపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో పూజలు





**దమ్మపేట, ఫిబ్రవరి. 16 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, గట్టు గూడెం గ్రామం చివారులో ఉన్న గుట్టపై శివలింగం దర్శనమివ్వడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గిరిజనులకు కనిపించిన ఈ శివలింగాన్ని దర్శించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే అటవీ ప్రాంతం కావడంతో భక్తులను గుట్టపైకి వెళ్లనీయకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఆంక్షలు విధిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి ,హిందూ సంఘాల నాయకులు గ్రామస్థులకు అండగా నిలిచారు. నాయకులు, భక్తులతో కలిసి గుట్ట పైకి వెళ్లి శివయ్యను దర్శించుకుని పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దేవు డి విషయంలో ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే భక్తులకు అండగా నిలుస్తామని వా రు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి, సీనియర్ నాయకులు విశ్వేశ్వర రావు, రామాదండు మహిళా అధ్యక్షురాలు నాగవర్ధనమ్మ, చారి, మల్లేశ్ తదితరులు, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

- ఆటో డ్రైవర్ నుంచి పట్టణ తొలి పౌరుడి వరకూ
- 20వ డివిజన్ ప్రజల తీర్పుతో మేయర్ పీఠం
- సిపిఐ ఘన విజయానికి ప్రతీకగా గణేష్
- సామాన్య కుటుంబం నుంచి నాయకత్వ స్థానానికి



# గణేష్ అనే నేను...

## గూడెం మేయర్ గా బాధ్యతలు స్వీకారం

**"గణేష్ అనే నేను..." అంటూ ప్రమాణ స్వీకారం చేసిన ఆ క్షణం కొత్తగూడెం కార్పొరేషన్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయింది. సుజాతనగర్ టౌన్ 20వ డివిజన్ కార్పొరేటర్ మూడ్ గణేష్ నేడు అధికారికంగా కొత్తగూడెం మేయర్ గా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగిన ఆయన ఇప్పుడు పట్టణ తొలి పౌరుడిగా నిలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



ఆటో డ్రైవర్ గా జీవితం ప్రారంభించిన గణేష్, కష్టాల్లోనే రాజకీయ చైతన్యం పెంచుకున్నారు. ఐటీఐ (ఎలెక్ట్రిషియన్) విద్యార్హతతో జీవనోపాధి కొనసాగిస్తూ ప్రజల సమస్యలకు దగ్గరయ్యారు. 2019లో ఎంపిటిసి గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా తొలి అడుగు వేశారు. ఆ తర్వాత సిపిఐ సుజాతనగర్ మండల కార్యవర్గ సభ్యుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ 22 స్థానాలు గెలిచి కీలక శక్తిగా నిలిచిన వేళ, కాంగ్రెస్ తో అవగాహన కుదుర్చుకుని మేయర్ పదవిని కైవసం చేసుకుంది. ఆ సమీకరణాల్లో మూడ్ గణేష్ పేరు ముందుకు రావడం ఆయనకు రాజకీయంగా పెద్ద గుర్తింపుగా మారింది. కోమటిపల్లి గ్రామం కార్పొరేషన్ లో విలీనం కావడంతో అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించిన గణేష్, ఇప్పుడు అదే ప్రాంతానికి మేయర్ గా సేవ చేసే స్థాయికి చేరుకున్నారు. దీంతో తండ్రి రాములు, భార్య సింధు, కుమారుడు సాత్విక్ తో సాధారణ జీవితం గడిపిన కుటుంబం ఇప్పుడు పట్టణ రాజకీయాల్లో కీలక స్థానంలో నిలిచింది. సామాన్యుడి జీవితం నుంచి మేయర్ పీఠం వరకూ వచ్చిన ఈ ప్రయాణం గణేష్ కు మాత్రమే కాదు, ఆయనను ఎన్నుకున్న ఓటర్లకూ గర్వకారణంగా మారింది. ముందున్న రోజుల్లో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలన ఆయన ముందున్న ప్రధాన సవాళ్లుగా నిలవనున్నాయి.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ గా ఎన్నికైన దండు సారయ్య, పింగళి అనూహ్య, పాబోలు స్వాతి లచే సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రొసిడింగ్ ఆఫీసర్, కొత్తగూడెం ఆర్డీఓ మధు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి రెండవసారి ఎన్నిక కాగా, 13, 19వ వార్డు కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య మొదటి సారి ఎన్నికయ్యారు. ఉదయం 11:30 గంటల సమయంలో ప్రొసీడింగ్ అధికారి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర కౌన్సిలర్లు



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ 1, 22వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్లు షేక్ సైదుమియా, కొర్లపాటి శివ కిరణ్ లు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వార్డు ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించడం జరిగిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని వారికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం వాయిదా

- -నేడు నిర్వహించనున్న ప్రమాణస్వీకారం
- -చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కూడా





**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రొసిడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డీఓ మధు ప్రక్రియ చేపట్టారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 13, 18, 19 వార్డుల కౌన్సిలర్లు దండు సారయ్య, పాబోలు స్వాతి, పింగళి అనూహ్య లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రొసిడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం ఉంటుందని, మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1:30 గంటల వరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. 24 మంది వార్డు కౌన్సిలర్ల గాను 13 మంది కౌన్సిలర్లు హాజరై కోరం పూర్తి అయితే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుపుతామని తెలిపారు. కోరం పూర్తి కానీ పక్షంలో మరుసటి రోజుకు వాయిదా వేయడం జరుగుతుందని, ఆరోజు కూడా కోరం పూర్తి కాకపోతే ఎన్నికల సంఘానికి నివేదికలు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరల ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు కేవలం బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారని, వారిచే ప్రమాణస్వీకారం చేయించామన్నారు. అదేవిదంగా ఇల్లందు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన 19 మంది, ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి ఆలస్యం కావడం వల్ల నేడు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టనున్నామన్నారు. కౌన్సిలర్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ప్రొసీడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డీఓ కోరారు.

## ఇట్టబోయిన ఉప్పలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన ఇట్టబోయిన ఉప్పలమ్మ మృతి చెందగా సోమవారం 13వ వార్డు కౌన్సిలర్, శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) మృతురాలు కుటుంబానికి రూ. 11 వేల ఆర్థిక సాయం చేశారు. 13వ వార్డుతో పాటు ఇల్లందు, జనగాం పట్టణాల్లో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన తన దృష్టికి వస్తే తప్పనిసరిగా వారికి సాయం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం వల్లనే 13వ వార్డు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి కౌన్సిలర్ గా గెలిపించడం జరిగిందన్నారు. ఎవరికైనా ఆరోగ్య, ఆర్థిక, సమస్యలు, పేదల ఇండ్లలో మృతి చెందితే భవిష్యత్తులో వారికి తన వంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ గా జూపల్లి సతీ పతులు










- **ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లు**

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** అశ్వారావుపేట మున్సిపాలిటీ తొలి చైర్మన్, వైస్ చైర్మన్ గా సతిపతులైన జూపల్లి శశికళ, రమేష్ దంపతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 వార్డులు ఉండగా 17 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల అధికారి కార్తీక్ సమక్షంలో మున్సిపల్ కార్యాలయంలో ముందుగా కౌన్సిలర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 6వ వార్డు నుంచి విజయం సాధించిన జూపల్లి శశికళ, 13వ వార్డు నుంచి గెలుపొందిన జూపల్లి రమేష్ బాబులు చైర్మన్, వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో ఒకే ఇంటి నుండి ఇద్దరు కౌన్సిలర్ గా ఎన్నికవ్వటం, చైర్మన్ వైస్ చైర్మన్ గా పదవులు పొందడంతో రాష్ట్రవ్యాప్తంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పేరు మారుమోగింది.కాంగ్రెస్ పార్టీ అభిమానులు, జూపల్లి అనుచరులు బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

## ఎన్ హెచ్ 930పి రోడ్డుకు కోల్పోతున్న అటవీ వృక్షాలను పరిశీలన

- **ఎఫ్డిఓ కరుణాకర్**



**టేకులపల్లి,ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి:** నేషనల్ హైవే రోడు నెంబర్ 930పి విస్తీర్ణంలో భాగంగా ఇల్లెందు రేంజ్ పరిధిలో కోల్పోతున్న అటవీ వృక్షాలను సోమవారం ఇల్లెందు ఎఫ్డిఓ కరుణాకర చారి, ఎఫ్ఆర్ఓ చలపతిరావు ఆధ్వర్యంలో గుర్తించి,వాటికి నెంబర్లు వేసి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ లెక్కింపులో ఇల్లందు రేంజ్ పరిధిలో మొత్తం 3400 మొక్కలు విస్తరణలో భాగంగా కోల్పోతున్నాయి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వీరబాబు,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముష్టిబండ యువకుడికి గ్రూప్ - 3లో ఉద్యోగం



**దమ్మపేట,ఫిబ్రవరి. 16(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం, ముష్టిబండ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు ఇంట్రూ శ్రీనివాస్ గ్రూప్–3 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య పట్టుదలతో చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించడం స్థానికులకు ఆనందాన్ని కలిగించింది.ఈ సందర్భంగా మండలానికి చెందిన బీజేపీ నాయకులు శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. పేదరికం అడ్డంకి కాదని, కృషి ఉంటే విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు (వెంకీ), నియోజకవర్గ బీజేపీ నాయకులు తంబల్ల రవి, ఉడుతనేని విశ్వేశ్వరరావు, పసుపులేటి నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయాన్ని అంగీకరించాల్సిందే



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక విషయంలో పార్టీ నిర్ణయాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ అంగీకరించాల్సిందేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు అమావాస్య అయినప్పటికీ ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్య లో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తిచేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను పార్టీ షీల్డ్ కవర్ లో పంపించడం జరుగుతుందని, దానిని ఎన్నికల ప్రొసీడింగ్ అధికారికి అందజేయున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి ఆ షీల్డ్ కవర్లను ఓపెన్ చేసి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 19 మంది, ఇద్దరూ స్వతంత్ర అభ్యర్థులు ఉదయం 10:30 గంటలకు వరకు మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులపై కెఓసి పిఓ ఆగ్రహం

**టేకులపల్లి,ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి లో బాడీ లారీలకు టార్ఫలిన్ కట్టే భూనిర్వాసితులపై కోయగూడెం ఓసి పిఓ చిందులు వేస్తూ ఆగ్రహం వెలిబుచ్చిన ఘటన సోమవారం పిట్ – 1 సమీపం లో జరిగింది. బాధిత నిర్వాసితులు తెలిపిన వివరాలా ఇలా ఉన్నాయి.. కోయగూడెం ఓసి పిట్ 1లో భూములు కోల్పోయిన దారపాడు, లక్ష్మీపురం , కిష్టారం గ్రామాలకు చెం దిన సుమారు 300 మంది భూ నిర్వాసితులు 2017 నుంచి కేఓసీలో బాడీ లారీలకు పట్టాలు కట్టి జీవనోపాధి పొందుతున్నారు. కాగా వారం రోజుల నుంచి ఈ స్థలం లో పట్టాలు కట్టవద్దని కార్మికులకు కోయగూడెం ఓసీ అధికారులు తెలిపా రు. దీంతో నిర్వాసిత కార్మికులు కంగుతిన్నారు. సోమవారం కెఓసి పిట్ 1 వైపుగా వస్తున్న కెఓసి పిఓ ను విషయం అడిగేందుకు నిర్వాసితులు ప్రయత్నించారు. దీంతో నిర్వాసితులను చూసిన పిఓ ఒక్కసారిగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీకు ఎన్ని సార్లు చెప్పాలి..? మీరు ఇక్కడి నుండి ఖాళీ చేసి వెళ్ళిపోతారా..? లేకపోతే చర్యలు తీసుకోమంటారా..? అంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఓ తీరు పై నిర్వాసితులు విస్మయం వ్యక్తం చేశారు. తిరిగి సాయంత్రం ప్రాజెక్టు కా ర్యాలయంలో ఇదే విషయం మాట్లాడేందుకు నిర్వాసితులు ప్రయత్నించగా ఎస్ అండ్ పిసి సిబ్బందితో వారిని లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు. నిర్వాసితు ల పట్ల కే ఓ సి పి ఓ తీరుపై సర్వాత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయ మై కోయగూడెం ఓ పెన్ కాస్ట్ ఎం గోవిందరావు నీ వివరణ కోరగా ప్రస్తుతం తా ర్పాలీన్ కడుతున్న చోట రోడ్డు ఇరుకుగా ఉన్నది.ప్రమాదాలకు ఆస్కారం ఉన్నది. అందుకే ఆ కార్మికులందరినీ వేరేచోట తార్పాలీన్ కట్టుకోవాలని చెప్పడం జరిగింది. టార్పాలిన్ కడుతున్న కార్మికుల మంచి కోసమే వేరే చోట కట్టుకోవాలని చెప్పాను.

## అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మహిళా సర్పంచ్

- **నాగారం గ్రామ సర్పంచ్ స్వప్న... ధైర్య సాహసాలకు శభాష్ అంటున్న స్థానికులు**



**పాల్వంచ, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** పాల్వంచ మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని గత కొన్ని రోజు ల క్రితం పాల్వంచ రెవెన్యూ పోలీస్, అధికారులకు దరఖాస్తు చేయగా అక్రమ ఇసుక రాంప్ లో కందకాలు తవ్వించారు.. అయినా కూడా ఆగని ఇసుక అక్రమార్కులు బరితెగించి పెద్ద పెద్ద యంత్రాలతో దర్జాగా అక్రమ ఇసుక ను రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ సమాచారం అందుకున్న నాగారం గ్రామ సర్పంచ్ స్వప్న స్థానికులతో అక్రమ ఇసుక రవాణా జరగకుండా భారీ యంత్రాలను నిలిపివేసి అక్రమ ఇసుక దందాను అడ్డుకున్నారు, ఇదంతా గమనించిన స్థానికులు శభాష్ సర్పంచ్ స్వప్న అంటూ ప్రశంసలు కురిపించారు.

## కే ఓసి లో కేబుల్ చోరీ

**టేకులపల్లి,ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం కే ఓసి మైన్ లో రెండు రోజుల క్రితం 200 మీటర్ల కేబులు చోరీ గురైనది. పాత ఎస్ వి ఈ సి క్యాంప్ సమీపంలో ఘటన జరిగింది..గతంలో కూడా ఇలాంటి కేబుల్ తో పాటుగా కాల్విన్ స్క్రాప్ చోరీ జరిగిన సంఘటనలు ఉన్నాయి.

## కలెక్టరేట్ లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభించిన వరంగల్ ఆర్జెడి ఝాన్సీ లక్ష్మి బాయి





**పాల్వంచ, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐడీఓసీ సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ గదిని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయ్ సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టరేట్ కి వివిధ పనుల నిమిత్తం చంటి పిల్లలతో వచ్చే తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించాలంటే ఇబ్బంది గా ఉంటుందని అందరి ముందు పిల్లలకు పాలు ఇవ్వలేరని వారు సంశయిస్తుంటారని , వీటిని ఏర్పాటు చేయటం వలన వారు నిస్సంకోచంగా ఉపయోగించుకోగలుగుతారని అన్నారు . ఇలాంటి కేంద్రాలను బస్ స్టాండ్ , రైల్వే స్టేషన్ లో కూడా ఏర్పాటు చేయ వలసినది గా సూచించారు . తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం వంటి అంశాలపై తల్లులకు ఎక్కువగా అవగాహన కల్పించాలని, జననం తర్వాత తొలి ఆరు నెలలు శిశువుకు కేవలం తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ స్థాయి లో తల్లులకు వివరించాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి లెనీనా , సిబంది హసీనా , భార్గవి , ఐసిడిఎస్ సీ డీ పి ఓ లు ప్రసన్న లక్ష్మి , పద్మ శ్రీ , తార , సలోమి , అరుణ , జయలక్ష్మి , జ్యోతి , చైతన్య , సూపర్వైజర్స్, డి హెచ్ ఈ డబల్ యు కోఆర్డినేటర్ సంతోష రూప , సిబ్బంది ,సఖి రాజమణి , సునీత , సిబ్బంది పాల్గొన్నారు.